తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ　బుధవారం 28-02-2024　పేజీల్-12

## బిజెపి నేత ప్రభాకర్‌కు షాక్
### లీగల్ నోటీస్ పంపిన దీపాదాస్ మున్షీ

హైదరాబాద్,ఫిబ్రవరి 27: బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ షాక్ ఇచ్చారు. ప్రభాకర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఎన్‌వీఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నేతల నుంచి బెంజ్‌కారు లబ్ది పొందినట్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఆరోపణలపై రెండురోజుల్లో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రూ.10కోట్లకు పరువు నష్టం దావా చేయనున్నట్లు దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీని డిసెంబర్‌లో కాంగ్రెస్ నాయకత్వం

మిగతా 4లో..



## కేటీఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

**కేటీఆర్‌ను సిఎంగా ప్రకటిస్తే 3 సీట్లు మాత్రమే వచ్చేవి**
**మేడిగడ్డ కుంగుబాటుపై బాధ్యతారాహిత్య ప్రకటనలు**
**రోజా పులుసు రాణి అంటూ బండ్ల గణేశ్ విమర్శలు**

హైదరాబాద్,ఫిబ్రవరి27: కేటీఆర్ రాజకీయ పరంగా డిజాస్టర్ అని కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. వందల యూ ట్యూబ్ ఛానెల్స్ పెట్టి రేవంత్‌ని తిట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ కాల్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థులు పారిపోతున్నారన్నారు. మేం ఆరు గ్యారంటీలతో పాటు స్వేచ్ఛ అనే 7వ గ్యారెంటీ ఇచ్చామన్నారు. మీ హయాంలో ముఖ్యమంత్రికి చెప్పు చూపిస్తే ఎన్‌కౌంటర్ చేయించే వాళ్లని.. రాళ్లతో కొట్టి చంపించే వాళ్లన్నారు. కేటీఆర్‌ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే 3 సీట్లు కూడా రాకపోయేవని బండ్ల గణెళిష్ అన్నారు. ఈ మేరకు బండ్ల గణెళిష్

మిగతా 4లో..



# కెసిఆర్ ఇంటి పెద్ద మోడీ

బిఆర్ఎస్ బిజెపి పార్టీలు లోపాయికారి ఒప్పందం పగలు దుష్మన్ రాత్రి దోస్తాన్
ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన కార్యకర్తలను వారి త్యాగాన్ని మర్చిపోను
కేటీఆర్ దమ్ముంటే తెలంగాణలో ఒక ఎంపీ సీట్ అయినా గెలువు
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్తను గెలిపించే పూర్తి బాధ్యత నాది
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): చేవెళ్ల ప్రాంతం కాంగ్రెస్ కు చరితాత్మకమైనదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రాంతం కాంగ్రెస్కు సెంటిమెంట్ అని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటి పథకాలలో భాగమైన గృహాలక్ష్మి పథకం ద్వారా మరో రెండు గ్యారెంటీ పథకాలను చేవెళ్ల నియోజకవర్గంలో ఫరా ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో చేవెళ్ల

మిగతా 2లో..

# నరేంద్ర మొడి తోనే ... దేశంలో ప్రశాంతత

**బుల్లెట్ మోతలు.. మత కల్లోలాలు లేనే లేవు..**
**రుణ మాఫీ పై బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధం...?**
**ప్రధాని మోడీని మరో సారి ఆశీర్వదించండి**
**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల**



మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :
ప్రధాని మోడీ పాలనలోదేశంలో ప్రశాంతత వచ్చిందని, ఎక్కడ బుల్లెట్ చప్పుళ్లు.. మత కల్లోలాలు జరగలేదని బీజేపీజాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటలరాజేందర్ అన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రమంగళవారం మెదక్ లోని రాందాస్ చౌరస్తా వద్ద నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఈటెలమాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలోటెర్రరిస్టు దాడులతో బుల్లెట్ చప్పుళ్లు, మతకల్లోలాలు పెరిగిపోయాయని లేనిపోని ఆరోపణలు చేశారని అన్నారు. కానీ గడిచిన పదేళ్లలో గోకుల్ చాట్ దాడి, టెర్రరిస్టుల దాడులు ఎక్కడ జరగలేదని, దేశం ప్రశాంతంగా ఉ ందని అన్నారు. మోడీ తీసుకు వచ్చిన సంస్కరణ వల్ల ప్రపంచంలోభారత్ అగ్రగామిగా మారిందని చెప్పారు.కరోనా కాలంలో ప్రజల కోసం ఉ చితంగా ఐదు కిలోల బియ్యం ఇప్పించడం తో అయుష్మాన్ భారత్ పథకం కింద పది లక్షల వైద్యం అందించే పథకం మోడీ తీసుకుని వచ్చారని అన్నారు. గత పాలకుల అహంకారం వల్ల రాష్ట్రంలో అయుష్మాన్ భారత్ పథకం అమలు

మిగతా 5లో..

## యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తున్నాం

### ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్,ఫిబ్రవరి27: ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ప్రసంగించారు. పలు విషయాలను పంచుకున్నారు. బాబ్రీ మసీదు నుంచి రామమందిరం వరకు.. దేశ విభజన నుంచి ప్రస్తుత రాజకీయాల వరకు తన మనోగతాన్ని వివరించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ తో సంబంధాల గురించి కూడా మాట్లాడారు. పొరుగువారితో మంచి సంబంధాలు ఉండాలంటూ వ్యాఖ్యానించారు. అప్పట్లోనే జిన్నా రెండు-దేశాల సిద్ధాంతాన్ని తిరస్కరించామన్నారు. అంతేకాకుండా యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తున్నామంటూ అసదుద్దీన్ ఒవైసీ చెప్పారు.

## మరో రెండు గ్యారెంటీలకు

# శ్రీకారం



మేయిన్ పేజీ తరువాయి..

గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జిరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అర్హులు మిగిలి ఉంటే మండలాఫీసుల్లో అప్లై చేసుకోవాలి..ఇది నిరంతర పక్రియ అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బడుగుబలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా హామీల అమలులో వెనకడుగు వేయబోమని తెలిపారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు.
రాష్ట్ర చరిత్రలో ఈరోజు శుభపరిణామం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు గ్యారంటీలు మహిళలు మర్చిపోలేని అద్భుత పథకాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర ఎంతున్న రూ.500లకే ఇస్తామన్నారు. 40 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. అర్హులు ఎవరైనా ఉంటే బాధపడొద్దని..ఆరు గ్యారంటీల్లో త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు.

## త్వరలోనే మెగా డిఎస్సీ

మేయిన్ పేజీ తరువాయి..

అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో ఎందరో కార్యకర్తలు శ్రమ, రక్తం ఉందన్నారు. కార్యకర్తల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. వాళ్ల రుణం తీర్చుతానని టైమ్ వచ్చిందన్నారు. సోనియా గాంధీ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణకు వచ్చి ఆరు గ్యారంటీలు మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు కీలక హామీ అమలు చేసి చూపించామన్నారు. ఇప్పుడు మరో రెండు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఇచ్చిన మాటను సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఏనాడు తప్పలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరికన తెలంగాణను కోట్లాది ప్రజల ముఖాల్లో చిరునవ్వు కోసం చిరునవ్వు నింపారని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇవాళ్ల పేద ప్రజలు సైతం పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారని అన్నారు. పేదల గురించే కాదు.. నిరుద్యోగుల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం తన కుటుంబ సభ్యులకు మాత్రమే అందరికీ ఉద్యోగాలు ఇప్పించుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 25వేల మందిరికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. త్వరలోనే మెగా డిఎస్సీ వేసి భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.పోరాటాల నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అభయ హస్తం మాటను సోనియా గాంధీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు పక్కకు పెట్టి ఈ ప్రాంతానికి నీళ్లురాకుండా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ్మిడి హట్టి వద్ద కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద కట్టారన్నారు. నిపుణులు ,ఇంజనీర్లు వద్దంటున్న మేడిగడ్డ వద్ద కట్టారన్నారు. అద్భుతంగా కట్టామని చెప్పుకుంటున్న కేసీఆర్ చెప్పిన ప్రాజెక్టుకు ఇవాళ్ల పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. గత పాలకులకు రూ. లక్ష కోట్ల నిధులు గోదావరిలో పోసి వృధా చేశారన్నారు.అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేసి చూయించిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉన్న ఖజానాను మొత్తం ఖాళీ చేశారరన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు క్రియేట్ చేశారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హస్తంలో ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేస్తామన్నారు. గత పాలకులకు కాంగ్రెస్ వచ్చేది లేదు.. ఇచ్చేదు లేదు అని వెటకారంగా మాట్లాడారన్నారు. ప్రజా బలంతో అధికారంలోకి వచ్చి చూపించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖజానాలో చిల్లిగవ్వ కూడా లేదన్నారు. ఖజానా ఖాళీ ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. ఆర్థిక క్రమ శిక్షణతో పని చేస్తూ.. నిధులు సమకూర్చుకుని ప్రనజలకు మేలు చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 48 గంటల్లోనే గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని నేడు ప్రారంభించుకున్నామన్నారు. ఈ పదేళ్లలో మోదీ సర్కార్ తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. విభజన హామీలను నెరవేర్చని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "2కే వాకథాన్" నిర్వహణ

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
26.02.2024 నుండి 01.03.2024 వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ చేసిన ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (%ూాదీజ%), 27.02.2024 ఉదయం 7 గంటల నుండి





ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "2%ఖ% వాకథాన్" నిర్వహించింది. క్యాంపస్, హైదరాబాద్. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులతో పాటు ఆర్‌బిఐ మరియు ఇతర బ్యాంకులకు చెందిన దాదాపు 400 మంది అధికారులు పాల్గొన్నారు.
వాకథాన్ తర్వాత జరిగిన సభలో ప్రసంగిస్తూ, భారతీయ రిజర్వ్ బ్యాంక్, హైదరాబాద్ రీజనల్ డైరెక్టర్ శ్రీమతి కె నిఖిల, 2024 ఆర్థిక అక్షరాస్యత వారపు థీమ్‌ను పునరుద్ఘాటించారు, అంటే, "మేక్ ఎ రైట్ స్టార్ట్: బికమ్ ఫైనాన్షియల్‌లీ స్మార్ట్". ఈ సంవత్సరం %ఖీూఔ% యొక్క లక్ష్య విభాగం విద్యార్థులు/యువకులు, మూడు ఉప-థీమ్‌లు క్రిందివి:

1. సమ్మేళనం యొక్క పొదుపు మరియు శక్తి
2. విద్యార్థులకు బ్యాంకింగ్ ఎసెన్షియల్స్
3. డిజిటల్ మరియు సైబర్ పరిశుభ్రత

శ్రీమతి నిఖిల, బ్యాంక్ అధికారులు తమ కస్టమర్‌లలో మరింత అవగాహన కల్పించాలని మరియు ఆర్థికంగా స్మార్ట్‌గా మారడానికి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి కస్టమర్‌లు తగిన అప్‌డేట్‌లతో సన్నద్ధమయ్యారని నిర్ధారించుకోవాలి.
శ్రీ రాజేష్ కుమార్, %జ+వీ, ూదీ×%, హైదరాబాద్ సర్కిల్, తన సందేశంలో అన్ని బ్యాంకులు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంలో చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసించారు మరియు పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పోటీలు నిర్వహించి యువతకు చేరువ కావాలని మరియు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. , ఆర్థిక అక్షరాస్యత వారపు థీమ్‌లపై దృష్టి సారిస్తోంది.
వాకథాన్‌లో అనేక ఇతర ప్రముఖులు, అంటే, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, %జ+వీ% శ్రీ కె భాస్కరరావు, జనరల్ మేనేజర్, %ూదీ× ం ూాదీజ% తెలంగాణ కన్వీనర్ శ్రీ దేబాశిష్ మిత్ర మరియు %=దీ×%, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకుల నుండి ఎగ్జిక్యూటివ్‌లు కూడా పాల్గొన్నారు. , %==దీ%లు.

## అమ్ముడు పోయే వారికి మాట్లాడే అర్హత ఎక్కడిది: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆగ్రహం

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : ఎన్నికల్లో పైసలకు అమ్ముడు పోయే వారికి ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేదని మీలాంటి వారిని తాకితే మా విలువలు పోతాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆరోపించారు. మంగళవారం మెదక్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఏర్పాటు చేసిన 2024—25 □డ్జెట్ సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ బడ్జెట్ సమావేశం



జరుగుతున్న సమయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కలుగ జేసుకోని ఏం అభివృద్ధి సంక్షేమాలు అమలు చేసారని కేవలం కాగితాల పై అభివృద్ధి చూపిస్తూ కమీషన్ లు దండుకున్నారని ఆరోపించారు. దింతో ఎదురుగా ఉన్న కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు మధ్యలో కలుగ జేసుకొని మీరు పురపాలక బడ్జెట్ మాట్లాడుతున్నారా లేదా రాష్ట్ర బడ్జెట్ గురించా అని అవహేళన గా మాట్లాడం తో ఆగ్రహం చెందిన ఎమ్మెల్యే రోహిత్ రావు మా గురించి నువ్వు మాట్లాడుతున్నవా డబ్బుల కోసం పార్టీలు మార్చే నీకు నా ముందు ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. దింతో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరగడం తో కొద్దీ సేపటి వరకు గందరగోళం నెలకొంది. మున్సిపల్ సమావేశంలో ఇలా లొల్లి చెయ్యమని సిద్దిపేట నుండి ఎన్ని పైసలు తెచ్చుకున్నవని ప్రశ్నించారు. రాజకీయాలు అంటే డబ్బులకు అమ్ముడు పోయి పార్టీలు మారడం కాదు మీలాంటి వారు ఉండడం వల్లే నేడు మెదక్ అభివృద్ధి లో కుంటుపడిందని సొప్పుడు చేయకుండా కూర్చుఅని దాబాయించారు. ఎక్కువ తమాషా చేస్తే ఊరుకోమని నేను మీలాంటి అమ్ముడు పోయే వారు తో గెలవలేదని మెదక్ నియోజకవర్గ ప్రజలు గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ఇలాంటివి మళ్ళీ రిపీట్ అయితే బాగుండదని ఇప్పటికైనా పద్దతి బాష మార్చుకోవాలని హితవు పలికారు. దింతో తోకముడిచిన కౌన్సిలర్ ఎమ్మెల్యే ను క్షమాపణ కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మేము మెదక్ ప్రజల ఆశీర్వాదం తో గెలిచామని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు.

## అత్యాధునిక జర్మన్ వినూత్నత ష్విండ్ అమరిస్ 500ని ప్రవేశపెట్టిన

# మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్

### అధునాతన జర్మన్ టెక్నాలజీని స్వాగతించిన మ్యాక్సివిజన్ మాదాపూర్

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ తన అత్యాధునిక వనరులకు సరికొత్త జోడింపు ష్విండ్ అమరిస్ 500ను ప్రకటించినందుకు ఆనందిస్తోంది. అసాధారణమైన దృష్టి సంరక్షణ సేవలను అందించగల మా సామర్థ్యంలో గణనీయమైన పురోగతిని ఇది సూచిస్తుంది. ఈ అత్యాధునిక పరికరా లు మా రోగుల శ్రేయస్సు మరియు వారు సత్వరమే కోలుకునేలా చేయడం పట్ల మా అచంచలమైన నిబద్ధత ను ప్రతిబింబిస్తాయి. మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ కు సంబంధించి హైదరాబాద్‌లో లేజర్ విజన్ కరెక్షన్‌లో ఇది మూడవ అత్యాధునిక సాంకేతికత. హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న ఇతర స్టాండర్డ్ లాసిక్ టెక్నాలజీలా కాకుండా, ది ష్విండ్ అమరిస్ 500 మెడికల్ ఇమేజింగ్, డయాగ్నోస్టిక్స్, ట్రీట్‌మెంట్‌లో సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలను అనుసంధానిస్తుంది. ఈ సాంకేతికత కారణంగా వేగవంతమైన లేజర్, 5-డి ట్రాకింగ్, ప్రపంచంలోనే అతి చిన్న స్పాట్ సైజు, ఇంటలెక్చు వల్ థర్మల్ ప్రభావ నియంత్రణ, డ్యూయల్ ఫ్లూయెన్స్ వంటి మరిన్ని విశిష్టతలతో, మా వైద్యులు కచ్చితమైన రోగ నిర్ధారణ, కచ్చితమైన చికిత్సల కోసం మెరుగైన సామర్థ్యాలతో సాధికారత పొందారు. రిఫ్రాక్టివ్ లోపాలలో ప్రతి పవర్ కు అనుకూలీకరించిన దిద్దుబాటును ఈ సాంకేతికత అందిస్తుంది.
మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చీఫ్ మెంటర్ అయిన డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,మాక్సివిజన్‌లో మా రోగులకు అత్యున్నత స్థాయి సంరక్షణను అందించడానికి మేం అంకిత భావంతో ఉన్నాం. అందుబాటులో ఉన్న అత్యంత అధునాతన సాధనాలతో మా ఆరోగ్య సంరక్షణ నిపుణులను సన్నద్ధం చేయడం ద్వారా,మా రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స,ఫలితాలు అందేలా మేము వీలు కల్పిస్తున్నాం. అని అన్నారు. మెడికల్ ఎక్సలెన్స్ మరియు ఇన్నోవేషన్‌లో ముందంజలో ఉండటానికి ఆసుపత్రికి గల అంకితభావాన్ని మాక్సి విజన్ ఐ హాస్పిటల్ గ్రూప్ సీఈఓ వి.ఎస్.సుధీర్ నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ష్విండ్ అమరిస్ 500 ను ఏర్పాటు చేయడం అనేది రోగి సంరక్షణను అభివృద్ధి చేయడంలో మా నిరంతర నిబ ద్ధతను నొక్కి చెబుతుంది. అధునాతన సాంకేతికతలో ఈ పెట్టుబడి అనేక రకాల వైద్య పరిస్థితులను నిర్ధారించ డం మరియు చికిత్స చేయడంలో మా సామర్థ్యాన్ని పెంపొందించడమే కాకుండా,నేత్ర సంరక్షణ రంగంలో అగ్ర గామిగా




మా స్థానాన్ని పునరుద్ఘాటిస్తుంది. మాక్సివిజన్ గ్రూప్ ఇప్పుడు దేశవ్యాప్తంగా 50 హాస్పిటల్ నెట్ వర్క్ లలో 11 ఇన్‌స్టాలేషన్‌లను కలిగి ఉంది. ఇది కంటి సంరక్షణ పరిశ్రమలో అతిపెద్ద వాటిలో ఒకటి. కంటి సంరక్షణ సామాన్యులకు చేరువయ్యేలా అత్యుత్తమ సాంకేతికతను తీసుకురావడానికి మాకు గల నిబద్ధతను ఇ ది ప్రదర్శిస్తుంది" అని అన్నారు.

## మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో ఆవిష్కరణలు .. ఆర్వీఎంటీ ఎండీ వంశీ వికాస్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) : ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఆర్వీఎంటీ) ఆత్మనిర్భర్ భారత్ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంతో పూర్తి స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్ ను ప్రారంభించడం గర్వకారణం అని ఆర్వీఎంటీ ఎండీ వంశీ వికాస్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్వీఎంటీ హైదరాబాద్ కేంద్రంలో ఇంజిన్ ప్రత్యక్ష పరీక్షను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణ శాఖ మంత్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి సమక్షంలో ఈ ప్రయోగం జరిగిందన్నారు. అసెంబ్లీ, టెస్ట్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారన్నారు. దేశంలోనే తొలిసారిగా స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజన్ అభివృద్ధి, ప్రపంచ స్థాయిలో అత్యాధునిక ఏరోస్పేస్, రక్షణ సాంకే తికతల రూపకల్పన, తయారీ, అమలులో కంపెనీ సామర్థ్యాన్ని తెలిపిందన్నారు. రఘువంశీ గ్రూప్ సీఓఓ అరవింద్ మిశ్రా మాట్లాడుతూ ఇది ఏరోస్పేస్ ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా మారాలనే భారతదేశ నైపుణ్యం, సంకల్పానికి నిదర్శనం అన్నారు.




## కేటీఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెచ్చిపోయారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తండ్రి పేరు అడ్డు పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేసీఆర్ కొడుకుగా తప్ప కేటీఆర్‌కి ఏ గుర్తింపూ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోరాట యోధుడని.. బీఆర్‌ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభను అధిగమించి మరీ ముఖ్యమంత్రి అయ్యారని బండ్ల గణేశ్ పేర్కొన్నారు. కేటీఆర్ చుట్టూ వైఫ్‌లాగా ఈగో ఉంటుందన్నారు. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ భాధపడుతున్నాడన్నారు. ఇల్లు కొనుక్కోవడానికి కేటీఆర్ అమెరికా వెళ్లారన్నారు. కేటీఆర్ హాయాంలో పని చేసిన ఆఫీసర్ల దగ్గర కోట్లాది రూపాయల నల్లధనం దొరుకుతోందన్నారు. ఏపీ మంత్రి రోజాపైనా బండ్ల గణేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా డైమండ్ రాణి అని.. రేవంత్ ఫైటర్, జగన్ ఆక్సిడెంట్ సీఎం అని పేర్కొన్నారు. తండ్రి చనిపోతే సీఎం అయిన వ్యక్తులు ఉన్నారన్నారు. పులుసు వండి పెట్టావ్ కాబట్టి.. పులుసు రాణి మాత్రమే కాకుండా రోజా ఐటం రాణి అని పేర్కొన్నారు.
మేడిగడ్డ కి వెళ్లి బీఆర్‌ఎస్ నాయకులు ఏం చేస్తారని ప్రశ్నించారు. మేడిగడ్డను ఎలా నాశనం చేశారో చూసి వస్తారా? అని బండ్ల గణేశ్ ప్రశ్నించారు. మేడిగడ్డ కూలిపోతే మాదే బాధ్యత అని బీఆర్‌ఎస్ చెప్పాలన్నారు. పనికిరానప్పుడు తీసేయడం తప్ప ఏం చేస్తారని ప్రశ్నించారు. మూడు పిల్లర్లు ముప్పై పిల్లర్లు కాకుండా కాపాడుతున్నామని బండ్ల గణేశ్ పేర్కొన్నారు.

## బిజెపి నేత ప్రభాకర్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

నియమించింది. అయితే, త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఎంపీ టికెట్ ఆశావాహుల్లో ఒకరు దీపాదాస్ మున్షీకి బెంజ్ కార్‌ను బహూకరించినట్లు ఆరోపించారు. దీపాదాస్‌కు బెంజ్ కారు కొనివ్వడంపై తనవద్ద పక్కా సాక్ష్యాధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ టికెట్ కోసం ఆమె ఎవరు కారును గిఫ్ట్‌గా ఇచ్చారన్నది మాత్రం ఆయన వెల్లడించలేదు. దీపాదాస్ మున్షీపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. దీపాదాస్ మున్షీ, ఆమెకు గిఫ్ట్ ఇచ్చిన నేతలు స్పందిస్తేనే తాను సమాధానం చెబుతానని, ఆధారాలు చూపిస్తానన్నారు. ఈ క్రమంలోనే తనపై చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ బీజేపీ నేతకు లీగల్ నోటీసులు పంపారు.

### ఎంపి బండి సంజయ్ యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం

బిజెపి ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి

**జగదేవపూర్, ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** ఎంపీ బండి సంజయ్ ప్రజాయిత యాత్రను అడ్డుకుని, బిజెపి నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అప్రజాస్వామికమని బిజెపి జిల్లా ఓబీసీ విభాగం ఉపాధ్యక్షుడు గర్నెపల్లి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన జగదేవపూర్ లో మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో ప్రధానమంత్రి మోదీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల పై జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర చేపడుతున్నారని తెలిపారు. ఇది జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు సంకల్పయాత్రను అడ్డుకుని దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, మోదీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపితోనే దేశం అభివృద్ధి చెందుతుందని త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల్లో ఓటేసి బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.



## బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

### ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇంకా సిగ్గు రాలేదా

### బండి సంజయ్ ఫ్లెక్సి దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :కాంగ్రెస్ పార్టీ మంత్రులు నాయకుల పై వ్యాఖ్యలు చేసే ముందు బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే తీవ్రస్థాయిలో నీకు గుణపాఠం చెప్తామని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ లు మండిపడ్డారు. సిద్ధిపేట పట్టణంలో మంగళవారం ముస్తాబాద్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడు బండి సంజయ్ ఫ్లెక్సీని దగ్ధం చేశారు. బండి సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిజెపి నాయకుడు బండి సంజయ్ పోటీ చేసిన నియోజకవర్గంలో ప్రజలు తీర్పునిచ్చిన ఇంకా సిగ్గు రాలేదని మండిపడ్డారు. ఎవరి కన్నతల్లి అయిన ఇతరులు కూడా అమ్మ అని పిలిచే సంస్కృతి ఉందని ఆ విషయం బండి సంజయ్ కి కూడా తెలియదా అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ఆ వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని. డిమాండ్ చేశారు. ఒక తల్లిని. గౌరవించలేని అతి నీచమైన సంస్కృతి నీది అన్నారు. మతం పేరుతో బిజెపి అధికారం కోల్పోయి బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు మరోసారి అబద్ధపు హామీలు ఇచ్చేందుకు వస్తున్న వారికి గత ఎన్నికల్లో ఇచ్చిన తీర్పులాగే మరోసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ఇద్దరు తోడు దొంగలని అన్నారు.



మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నీ కండకావురాన్ని దించేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు బొమ్మల యాదగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దమ్ లక్ష్మీ. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు.నాయిని నరసింహారెడ్డి గోపి అడ్వకేట్ రేణుక వనజ కలియుముద్దీన్ గయాజుద్దీన్ వాహబ్ అజ్మత రాశడ్ మజార్ మాలిక్. హబిబ్ ఫాయాజ్ సలీం. రాకేష్. రాకేశ్ యాదవ్.రఘు నేజ్జు సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాజ్యోతి

బుధవారం 28-02-2024

## చిన్న కోడూరు మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లాప్రధానకార్యదర్శిమిట్టపల్లి కనకరాజు, వర్కింగ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు అంకర్ మధు. ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజూ పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ.ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయాల కోసం అందరికీ ఆరాధ్యుడైన శ్రీరాముడిని తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకునే ఏకైక స్వార్థ జీవులు బిజెపి నాయకులు.. ప్రజా ప్రతినిధులుగా ప్రజలచే ఎన్నుకోబడిన నాయకులు తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే పరిస్థితి లేదు. ప్రజా ప్రతినిదిగా తన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు లేవు.కాబట్టే అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులపై బురదజల్లే కార్యక్రమం చేపట్టారు. భాగంగానే రాష్ట్ర రవాణా. బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు



బండి సంజయ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్న మన్నారు.. ఏరోజు కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ దేవుళ్ళ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయలేదు. శ్రీరాముడు అందరివాడు అన్నాడు. కన్న తల్లుల పట్ల మనిషి అనే వాడు మాట్లాడకూడని మాటలు మాట్లాడుతూ బండి సంజయ్ రాజకీయ లబ్ధి పొందాలని చూడటం తన అవివేకానికి నిదర్శనం.. ఇలాంటి మాటలు సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశం ఏమాత్రం సహించబోదు.. దీనినిముక్తకంఠంతో ప్రజలంతా ఖండించాల్సిన సమయం.. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగతమైన విమర్శలు చేసే ముందు ఆలోచించి విమర్శలు చేయాలి.. పొన్నం ప్రభాకర్ పట్ల ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి అన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సాగర్,కిషన్, పాల్గొన్నారు.

## అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**చిన్నకోడూర్,ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** రామునిపట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలోపరీక్ష ప్యాడులు . పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షులు బైతి దుర్గయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో మంచిమార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ శర్మ , లక్ష్మయ్య , వనజ, ఉమారాణి, బాలకృష్ణారెడ్డి , రాజయ్య , తిరుపతి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# నరేంద్ర మోడి తోనే ... దేశంలో ప్రశాంతత

మొదటిపేజీ తరువాయి..

చేయలేదని, ఆరోగ్య శ్రీ తెచ్చారని అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా ప్రధాన రహదారుల ఆధునీకరణ, రైల్ వే స్టేషన్ ల సుందరీకరణ మోడీని మరో సారి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని, బీజేపీ, కాంగ్రెస్ లు మాత్రమే ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ ను ఇండియా కూటమి నమ్మడం లేదని, బీఆర్ఎస్ కు ఓటు వేస్తే మోరిలో వేసినట్టే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలన్నీ అమలు చేయకపోతే కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డి కి పడుతుందని హెచ్చరించారు.

మహిళలకు ఫ్రీ గా బస్సు ప్రయాణం జరగాల్సిందే, కానీ ఆటో డ్రైవర్ లకు ఇస్తామన్న రూ. 12 వేల సాయం ఇవ్వాలని కోరారు. గ్యాస్ సిలిండర్ లో గోల్ మల్ చేస్తే ప్రజలు ఊరు కోరని, గ్యాస్ కు పూర్తి డబ్బులు ప్రజలు ఇచ్చిన తరవాత ఖాతాలో వేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. తెలంగాణ లో ఇచ్చిన ఆరోగ్య శ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి డిమాండ్ చేశారు. పేదలకు వైద్యం అందించాలని మోడీ సర్కార్ ఆయుష్మాన్ భారత్ కింద రూ. 10 లక్షలు ఇస్తున్నారు. వినియోగించుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కాకముందు బెల్ట్ షాపులు మూసేస్తానని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటికీ బెల్టు షాప్ లు ప్రతి గ్రామాల్లో అర్ధ రాత్రి వరకు కొనసాగుతున్నాయని, ఒక్క ఆర్డర్ ఇస్తే బెల్ట్ షాప్ క్లోజ్ చేసే అవకాశం ఉన్న ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

ఆరోగ్యం బాగలేకపోతే ట్యాబ్ లెట్ దొరుకడం లేదని, కానీ మద్యం ఎప్పుడైనా దొరుకుతుందనీ అన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు తాగుడుతో వచ్చే ఆదాయం రూ. 10,700 కోట్లు, కానీ ప్రస్తుతం రూ. 45 వేల కోట్ల ఆదాయం వస్తుందని, ప్రజల నుంచి వచ్చిన డబ్బులతో పథకాలు ఇచ్చి వాటిని మద్యం ద్వారా ప్రభుత్వం తీసుకుంటుందని ఆరోపించారు. మహిళల కోసం వెంటనే బెల్ట్ షాపులు మూసేయాలి డిమాండ్ చేశారు. దేశంలో నంబర్ వన్ అన్న సీఎం కేసీఆర్ లక్ష రుణమాఫీ చేయకుండా బోల్తా పడ్డాడని, కానీ రెండు లక్షల రుణ మాఫీ 34 వేల కోట్లుఎలా చేస్తారో చెప్పాలన్నారు.రుణమాఫీ పై బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధం గా ఉందని, రేవంత్ సిద్ధమా అని సవాల్ చేశారు. ప్రతి చోట డిక్లరేషన్ ఇచ్చారని, కానీ ఇప్పటికీ ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ప్రజల అవసరాల కోసం 12 కోట్ల ఇండ్లల్లో టాయిలెట్స్ మోడీ నిర్మించారని, 4 కోట్ల ప్రజలకు సొంత ఇండ్లు కట్టించాడని అన్నారు. ఒకప్పుడు వెలుగు వెలిగిన బీఆర్ఎస్ రాష్ట్రంలో ఖతం అయిందని, రాబోయే రోజుల్లో బీజేపీ కి ఓటేసి మరోసారి ఆశీర్వదించాలి కోరారు.

### మరో మారు మోడీని ప్రధాని చేద్దాం...బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ

ప్రధాని గా మరోసారి మోడీని చేసేందుకు ప్రజలుమద్దతు ఇవ్వాలని రాణి రుద్రమ కోరారు. మెదక్ లో ప్రజా సంకల్ప యాత్రలో ఆమె మాట్లాడుతూ మరోసారి మోడీ ని ప్రధాని ని చేయడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలను గెలుస్తామనిధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ రాష్ట్రంలో ఇంట్లో ప్రజలు కూర్చోబెట్టారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో



ఎక్కడ పోటీలో లేదన్నారు. ప్రపంచంలో దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకుమోడీ కృషి చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీప్రధాని అయ్యేది లేదని విమర్శించారు.యూపిఏ భాగస్వామ్య పార్టీలు ఒక్కొక్కటిగా బయటకు పోతున్నాయని, కాంగ్రెస్ తో జతకట్టేందుకు ఏ పార్టీ లేదన్నారు. మరోసారి బీజేపీ అధికారంలోకి రావాలి ..మోడీ ని ప్రధానిని చేయాలని ప్రజలు చూస్తున్నారని అన్నారు. గుంపు మేస్త్రి బీజేపీ ని విమర్శిస్తున్నారని, బీజేపీ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు 314 పేజీల పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి కి కొరియర్ చేస్తామని చెప్పారు. బీజేపీ తెలంగాణకు ఏం చేసిందో అందులో ఉందని, ఓపిక ఉంటే రేవంత్ చదువుకోవాలి హితవు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బీజేపీ ఏం చేసిందో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆ పార్టీ అబద్దాల గ్యారంటీ లు ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ కి ఓటేస్తే మోడీ గ్యారెంటీలు అమలవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బస్వా లక్ష్మి నర్సయ్య, పంజా విజయ్, రామ్మోహన్ గౌడ్, సంతోష్, కరణం పరిణిత, ఎం ఎల్ ఎన్ రెడ్డీ, ఎక్కల దేవి మధు, బైడ్ల సత్య నారాయణ, నందా రెడ్డీ, నాయిని ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు .

# వంద రోజులు గడుస్తున్నా హామీలను అమలు చేసే దిక్కేలేదు

– బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

– కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు తాగునీటి బాధలు మొదలు

– బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లతోనే ఉద్యోగాల భర్తీ

కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

– ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతాం

– సుపరిపాలనను అందించిన ఘనత ప్రజల కళ్ళ ముందే ఉంది



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** ఎన్నికల తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు వంద రోజులు గడుస్తున్నా వాటిని అమలు చేసే దిక్కే లేదని



కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఉద్యమించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ నోరు మెదపడం లేదని మార్చి 17తో వంద రోజులు పూర్తి అవుతాయని అప్పుడు కాంగ్రెస్ సమాధులు తొవ్వడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని చెబుతూనే కేసిఆర్ గొప్పతనం గుంపు మేస్త్రి పనితనాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధు కోసం రైతులు ముఖాలు చూసుకునే పరిస్థితి వచ్చిందని కరెంట్ కోతలు, తాగునీటి బాధలు ప్రారంభమయ్యాయని తెలిపారు.

అధికారంలోకి వచ్చి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకపోగా పైపెచ్చు కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ లతో ఉద్యోగాలను భర్తీ చేస్తూ ఆ ఉద్యోగాలన్ని తామే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని భర్తీ ప్రక్రియను చేపట్టకపోతే ఉద్యమిస్తామన్నారు. కోటి 24 లక్షల గ్యాస్ కనెక్షన్లకు రాయితీ కల్పించాలని, కోటి 5 లక్షల మీటర్ల కనెక్షన్లు ఉన్న ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. ఎన్నికల వేళ ఉచిత విద్యుత్ అన్నారని ఇప్పుడేమో కొందరికే అంటున్నారని ఎద్దేవా చేశారు. అధిష్టానం కనుసన్నల్లో ఉండే గంగిరెద్దు ఎంపీలు కావాలా...హక్కుల కోసం గర్జించే కెసిఆర్ సారథ్యంలోని ఎంపీలు కావాలో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తీసుకొచ్చిన కేసీఆర్.. ముఖ్యమంత్రిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచారని చరిత్ర పుటల్లో ఉంటారన్నది రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన ప్రభుత్వంతో పోరాడుతామని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య, ఆర్కెపురం గాంధీ, ఎమ్మెల్సీ యెగ్గం మల్లేశం, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, దండెం రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీలు పి.కృపేష్, నర్మదా, జెడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మాజీ చైర్మన్ భరత్ కుమార్, అశ్విని, జెర్కోని రాజు, సింగిల్ విండో ఛైర్మన్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంగునూర్ మండల కేంద్రం లో బండి సంజయ్ దిష్టి బొమ్మ ప్లెక్సీ

నంగునూర్ ప్రజాజ్యోతి :
నిన్న ప్రజాహితయాత్రలో రవాణా మరియు బీసీ సంక్షేమమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నంగునూర్ మండల కేంద్రం లో బండి సంజయ్ దిష్టి బొమ్మ ప్లెక్సీ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి



యాదగిరి మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం ఎంపీ ఐన బండి సంజయ్ ఒక్కసారి కూడ ప్రజల అభివృద్ధి కోసం కానీ ప్రజల సమస్యలు కానీ పట్టని చేతకాని దద్దమ్మ అనునిత్యం ప్రజల కోసం హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పైన వారి కుటుంబ సభ్యుల పైన చేసిన అనుచిత వాఖ్యలను మేము తీవ్రంగా ఖాదిస్తున్నాము. పొన్నం ప్రభాకర్ గారి మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి కరీంనగర్ జిల్లా లో మంత్రి కి వస్తున్నా ఆదరణ చూసి ఇక బండి సంజయ్ ఆటలు సాగవని ఓటమి భయం తోనే సంజయ్ ముఖర ంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం బండి సంజయ్ కరీంనగర్ జిల్లా కు మంచి చేసిఉంటే అంత ఎందుకు భయపడుతున్నాడో సమాధానం చెప్పాలని నిలదీశార్.

పొన్నం ప్రభాకర్ గారు అతీతక్కువ రోజులలోనే కరీంనగర్ జిల్లా ప్రజల, జిల్లాను నియోజకవర్గన్ని,అభివృద్ధి పథం లో నడిపిస్తాడనే నమ్మకాన్ని గెలుచుకొంటున్నది జీర్ణించు కోలేకనే పిచ్చికుక్క లాగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం పైన వారి తల్లి పైన పిచ్చికుతాలు కూసిన బండి సంజయ్ తక్షణమే క్షేమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మ-రోసారి ఇలాంటి వాక్యాలు చేస్తే అరగుండు కొట్టించి గాడిద మీద ఊరేగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్, అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేష్, గోనెపల్లి శివప్రసాద్,చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, బాగు శ్రీకాంత్, రాగుల కృష్ణ,జంగిటి శ్రీనివాస్,దాసరి కిషన్,రాగుల కనకయ్య. అనరాజు రాజు,జాప తిరుపతి. బాలరాజు,శ్రీకాంత్, ఘనపరం రమేష్,అనుముల జైపాల్ రెడ్డి, భోజు రమేష్, చిలిలుక శేఖర్ రెడ్డి,దేవులపల్లి శంకర్,లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే కేపీఆర్ పరామర్శ

తొగుట ఫిబ్రవరి27 (ప్రజా జ్యోతి )
మండలంలోని గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. తోయేటి ఎల్లం మాతృమూర్తి రోశమ్మ ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం గోవర్ధన గిరి లో ఎల్లం ను ఆయన పరామర్శించారు. రోశమ్మ చిత్ర పటానికి నివాళి అర్పించి, ప్రగాఢ సంతాపం ప్రకటించారు.. ఆమె మరణంకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దోమల కొమురయ్య, చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, ఎం చంద్రారెడ్డి, సుతారి రమేష్, పాత్కుల వెంకటేశం, దుబ్బాక కనకయ్య, నంట పరమేశ్వర్ రెడ్డి, పరమేష్, మంతూరి రమేష్ తదితరులు ఉన్నారు.



# గ్రామపంచాయతీ డ్రైవర్లకు లైసెన్సులు ఇప్పించండి

### గ్రామపంచాయతీ టాక్టర్లకు ఇన్సూరెన్స్ చేయించండి

**నందిగామ, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి చౌదరిగుడా మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తీసుకువచ్చి కారోబాల్లను డ్రైవర్లను వాటర్ మెన్లను ఎలక్ట్రిషన్లను ఒకే గాటికి కట్టేసిన పరిస్థితి ఉందని వారు విమర్శించారు మల్టీపర్పస్ విధానాని రద్దుచేసి వారి వారి పనులను బట్టి వారి వేతనాలు నిర్ణయించి చెల్లిస్తే బాగుంటుందని వారు అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నాలుగు నెలల నుంచి వేతనాలు రావడం లేదని పిఎఫ్ లేదు ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు చాలా గ్రామ పంచాయతీలో ఇప్పటివరకు గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ప్రభుత్వాలు ఉన్నాయంటే ఏమనాలని వారన్నారు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్లకు లైసెన్సులు లేవు డాక్టర్లకు ఇన్సూరెన్స్ లేవు ఏదన్నా ప్రమాదాలు జరిగితే బాధ్యత మాది కాదు అన్నట్టుగా అధికారులు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల వారికి ఉన్న నిబంధత ఎటువంటిదో అర్థమవుతుందని వారు దుయబట్టారు మొన్న చౌదరిగూడ మండల పరిధిలోని తూంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ప్రమాదంలో వర్కర్ చనిపోయిన పరిస్థితి ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ కు.లైసెన్సు లేదు టాక్టర్కు ఇన్సూరెన్స్ లేదు ప్రభుత్వం నుంచి సహకారం లేదు వర్కర్ కుటుంబాన్ని ఎవరు అదుకోవాలని వారు అధికారులను ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టాక్టర్ ఇన్సూరెన్స్ డ్రైవర్ కు లైసెన్స్ ఉన్నుంటే చనిపోయిన వర్కర్ కు ఇన్సూరెన్స్ పరంగా డబ్బులు వచ్చేటివి కానీ ప్రభుత్వం నుంచి సహయం అందదు ఇలాంటి పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండుంటే వారి కుటుంబానికి డబ్బులు వచ్చేటివి గ్రామపంచాయతీ వర్కర్స్ తో



పెట్టి చాకిరి చేయించుకుంటున్న ఈ ప్రభుత్వాలను వ్యక్తి చాకిరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారన్నారు. వెంటనే చనిపోయిన వర్కర్ కు 5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని భవిష్యత్తులో ఇలాంటివి కాకుండా ఉండాలంటే డ్రైవర్ కు లైసెన్సు ట్రాక్టర్లు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విరేశ ఉపాధ్యక్షులు గోపాల్, రమేష్ నాయక్ గ్రామపంచాయతీ వర్కర్స్ పాపయ్య అంజయ్య జంగయ్య ఇదమ్మ బాలమ్మ మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** క్రీడాకారుల క్రీడా ప్రదర్శన, వీక్షకుల సందడితో ఆరుట్లలో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల నేపద్యంలో క్రికెట్



టోర్నమెంట్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఆరుట్లలో ఈనెల 22 నుంచి 26 వరకు వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు బహుమతులు బహూకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఇతరులు పాల్గొని విజేతలకు స్పాన్సర్ల సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసం దేహదారుఢ్యం కలుగజేసే క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలకు విద్యకు ప్రాధాన్యత ఇస్తూనే వీలైనంతగా సామాజిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా సమాజ చైతన్యానికి పాటుపడాలని యువత వల్ల ఏదైనా సాధ్యమవుతుందన్నారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రదర్శనతో మరింత రాణించాలని ఇందుకు తగిన తమ వంతు సహకారం ఉంటుందని యువతను ప్రోత్సహిస్తూ యువత వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ లు, ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు భాషయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు బుగ్గ రాములు, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ పొలమోని రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం

**చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ):**
చేవెళ్ల మండల కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో డివిజన్ లోని ఆరు ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ వైద్యులు సూపర్వైజర్లు ఏఎన్ఎంలతో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలపైన టీకా పైన సంక్రమిత అసంక్రమిత వ్యాధులు వేసవిలో సంక్రమించే వ్యాధుల పైన పరీక్షా కేంద్రాలలో ప్రాథమిక చికిత్స శిబిరం పైన మరియు ఇతర ఆరోగ్యపరమైన అంశాలపై సమీక్ష సమావేశం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ దామోదర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా ఇమినైజేషన్ మరియు చైల్డ్ హెల్త్ అధికారి శ్రీమతి డాక్టర్ స్వర్ణ కుమారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... మార్చి 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాల విధివిధానాలను సిబ్బందికి తెలియజేశారు. మార్చ్ 3 న ఆదివారం పల్స్ పోలియోను ప్రారంభిస్తామని ఐదవ తేదీన సాయంత్రం ముగుస్తుంది అన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ పల్స్ పోలియో వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో పల్స్ పోలియో చుక్కలు నూటికి నూరు శాతం పిల్లలకు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సి హెచ్ ఓ గోపాల్ రెడ్డి, శ్రీమతి సంతోష్ హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీ సుదర్శన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సిహెచ్వోలు పిహెచ్సి సూపర్వైజర్లు ఆర్ బి ఎస్ కే వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ ఎమ్మెల్యే అభిమానుల పాదయాత్ర

– కొనరావు పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

– షేక్ ఫిరోజ్ పాష



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27)** వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ తరపున గెలుపొందిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే అభిమానులు సీనియర్ కార్యకర్త కొనరావుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తో పాటు మంగపల్లి శోభన్ బాబు, తాళ్లపల్లి ప్రభాకర్, మంగళవారం వేములవాడ నుండి కామారెడ్డి జిల్లా బడా పహాడ్ దర్గా వద్దకు బయలు దేరడం జరిగింది. పాదయాత్రలో భాగంగా మార్గమధ్యలో రామారెడ్డి మండలం కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు వారిని ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొనరావుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ షేక్ పాషా మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపొందిన శుభ సందర్భంగా పవిత్రమైన దర్గా బడాపహాడ్ కు పాదయాత్రతో వస్త్రామని మొక్కులు చెల్లించు కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల సీనియర్ కార్యకర్తలు ఫారుక్, రాహుఫ్, నామాల లింబాద్రి, బిపేట నర్సింలు, వద్ద లక్ష్మి రాజ్యం, పిప్పరి గణేష్, అజ్జాన్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మురికి నీటిలో పైపులైన్ లీకేజీ: అధికారుల నిర్లక్ష్యం

ఇట్లయితే రోగాలు రావా..?



**సదాశివనగర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )** ప్రతి ఇంటికి కులాయితో ఉచితంగా మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైపులైన్ మురికి నీటిలో లీకేజ్ అయిన మిషన్ భగీరథ అధికారులు స్పందించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి పక్కనుండి వెళ్లిన మిషన్ భగీరథ శుద్ధ జలం పైపులైన్ గత కొన్ని నెలల క్రితం లీకేజ్ కి గురైనట్లు తెలిపారు. పైపులైను మురికి నీటిలో ఉండడంతో అక్కడే లీకేజ్ ఏర్పడింది. పైపులైన్ లో నీటి సరఫరా ఆగిపోగానే మురికి నీరు మొత్తం పైప్ లైన్ లోకి వెళుతుంది. పైపులైన్ ద్వారా గ్రామంలోకి వచ్చే మంచి నీటితో పాటు మురికి నీళ్లు కూడా వస్తున్నాయి. ఈ నీటిని మంచినీళ్లుగా భావించి ప్రజలు తాగడంతో రోగాల బారిన పడే అవకాశం ఉంది. తగిన సామర్థ్యం, నాణ్యత లేని పైపులు వాడటంతో తరచూ అంతర్గత లీకేజీలు ఏర్పడుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. లీకేజీలకు మరమ్మత్తులు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తరచూ పైపులైన్ లీకేజ్ సమస్యలు తలెత్తడంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మత్తు చేపట్టి గ్రామాలకు శుద్ధ జలం అందించాలని కోరుతున్నారు.

# ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు



**రాజంపేట్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):–** రాజంపేట్ మండలం తలమడ్ల గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తలమడ్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలతో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి ముందుకు సాగారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద భక్తులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రంగ అంజా గౌడ్, వెంకటరమణ గౌడ్, రాంచెంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, భాస్కర్ గౌడ్, పోచగౌడ్, రవీందర్ గౌడ్, కిషన్ గౌడ్, ప్రకాష్ గౌడ్, గౌడ మహిళలు, యువకులు, యువతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**సదాశివనగర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )** సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపినందుకు జి.రాజలింగంఅనే వ్యక్తికి రెండవ తరగతి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ప్రతాప్ రెండు రోజుల జైలు శిక్షతో పాటు 200 రూపాయల జరిమానా విధించినట్లు సదాశివనగర్ ఎస్సై ఎన్.రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరు కూడా తాగి వాహనాలు నడుపరాదని తెలియజేశారు.



## ఆరు గ్యారంటీలో భాగంగా 500 లకే గ్యాస్ సిలిండర్ హామీ ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**ధారూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** 6 గ్యారంటీలలో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రారంభించడం పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ముజాఫర్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుండని గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు మంగళవారం నుంచి అమల్లోకి రావడం సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లప్ప, షబ్బీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలి




**ధారూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** పిఎమ్ విశ్వకర్మ పథకంలో భాగంగా చేతివృత్తుల వారికి మరియు హస్తకళల నిపుణులకు పిఎమ్ విశ్వకర్మ సర్టిఫికెటును గుర్తింపు కార్డును, ఒక లక్ష రూపాయల వరకు మొదటి విడతలో మరియు 2 లక్షల రూపాయల వరకు రెండో విడతలో రుణ సమర్ధనను 5 శాతం తగ్గింపు వడ్డీ రేటు తో అందించి, వారికి ఒక గుర్తింపును ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకంలో భాగంగా నైపుణ్యాల ఉన్నతీకరణ, పనిముట్లల సంబంధి ప్రోత్సాహకం, డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ఎండ్ మార్కెటింగ్ సపోర్ట్ సంబంధి ప్రోత్సాహకంలను కూడాను అందజేయడం జరుగుతుందని ఈ క్రింది వృత్తుల వారు దరఖాస్తు చేసుకోగలరు. (1) వడ్రంగులు. (2) పడవల తయారీదారులు. (3) ఆయుధ /కవచ తయారీదారులు. (4) కమ్మరులు. (5) సుత్తి, ఇంకా పరికరాల తయారీదారులు. (6) తాళాల తయారీదారులు. (7) బంగారం పని ని చేసే వారు (8) కుమ్మరులు (9) శిల్పులు (ప్రతిమలు, రాతి చెక్కడం పని చేసేటటువంటి వారు), రాళ్ళను పగులగొట్టే వృత్తి లో ఉండే వారుబీ (10) చర్మకారులు /పాదరక్షల తయారీ దారులుబీ (11) తాపీ పనివారు (12) గంపలు/చాపలు/చీపురులను తయారు చేసేవారు (13) కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులను చేసే వారు, (సాంప్రదాయిక ఆటబొమ్మల రూపకర్తలు) (14) క్షురకులు (నాయీ వృత్తిదారులు) (15) మాలలు అల్లే వారు (16) రజకులు (17) దర్జీలు (18) చేపలను పట్టేందుకు ఉపయోగించే వలలను తయారు చేసేవారు.. భాగంగా ఉంటాయి. అప్లై చేయడానికి కావాల్సిన పత్రాలు: 1, తెల్ల రేషన్ కార్డు. 2) ఆధార్ కార్డు. 3) పాన్ కార్డు. 4) బ్యాంక్ అకౌంట్ బుక్. 5) ఆధార్ లింక్ ఫోన్ నంబర్. దరఖాస్తు చేసుకోవడానికి సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 8978584282.

# పొలం వద్ద ఉన్న ట్రాక్టర్ మాయం

– పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు



**తాండూర్ ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:–** వ్యవసాయ పనుల కోసం ఉపయోగించే ట్రాక్టర్ను పొలం వద్ద పార్కింగ్ చేయగా గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు కరణ్ కోట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణానికి చెందిన కామిరెడ్డి నర్సింగ్ రెడ్డి అనే రైతు వ్యవసాయ పనుల కోసం మహీంద్రా కంపెనీకి చెందిన అర్జున్ ట్రాక్టర్ 2006లో కొనుగోలు చేసి తన వ్యవసాయ పనుల కోసం ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. సోమవారం రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఏపీ 28 ఎక్స్ 9251, ట్రాలీ నెంబర్ ఏపీ 28 ఎక్స్ 9250 గల ట్రాక్టర్ను పొలం వద్ద పార్కింగ్ చేసి ఉంచామని చెప్పారు. మరుసటి రోజు మంగళవారం రోజున పొలం వద్ద చూడగా పార్కింగ్ చేసిన ట్రాక్టర్ దొంగిలించినట్లు గుర్తించిన రైతు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ట్రాక్టర్ ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు.

# పేకాట ఆడిన వ్యక్తులపై కేసు నమోదు: ఎస్ఐ రమేష్

**బషీరాబాద్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో మైల్వార్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడేవారిపై దాడులను నిర్వహించగా ఏడుగురు వ్యక్తులనను అదుపులోకి తీసుకొని బషీరాబాద్ పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వీరేశం తెలిపారు.

## ఆరు గ్యారంటీలో భాగంగా 500 లకే గ్యాస్ సిలిండర్ హామీ ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేసిన దుర్గం చెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మోమిన్ పేట్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** 6 గ్యారంటీలలో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రారంభించడం పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలుఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు మంగళవారం నుంచి అమల్లోకి రావడం సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ . ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్ కృష్ణ.దుర్గం చెరువు ప్రెసిడెంట్ రమేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్..

**పరిగి, ఫిబ్రవరి 27: (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లు కాని, ఇతర ఏ చోట్ల కాని తల్లిదండ్రులు వచ్చి విద్యార్థుల దగ్గర గుంపులుగా నిలబడరాదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పాల్పడితే చట్టారీత్యా చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తెలిపారు.

## జీవన్గి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### – పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్



**బషీరాబాద్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద పది లక్షల సిసి రోడ్ ను సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్ టెంకాయ కొట్టి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి గెలిచిన వెంటనే జీవన్గ గ్రామానికి 10 లక్షల సిసి రోడ్డు నిధులు విడుదల చేసినందుకు గ్రామం తరపు నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరియు గ్రామానికి మరిన్ని నిధులు ఇచ్చి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది

### – పరిక్షా కేంద్రాల దగ్గర గుమికూడవద్దు – వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణ కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పట్టణ సిఐ నాగరాజు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని అన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర విద్యార్థులు కానీ వారి తల్లిదండ్రులు ఎవ్వరు గుమికూడవద్దని ఎవరైనా పరీక్ష కేంద్రాల దగ్గర చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల చుట్టుపక్కలలో పట్టణ కేంద్రంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అన్నారు. పట్టణ ప్రజలు గమనించి ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

# చేవెళ్లకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్లలో నిర్వహించిన సభకు కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన సీనియర్ నాయకులు, మహిళలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు యాదగిరి మెస్త్రి , వనం ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ పార్టీ కి మాత్రమే సాధ్యమన్నారు. అధికారంలో కి వచ్చిన వెంటనే రెండు పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం మంగళవారం నుంచి మరో రెండు ఉచిత విద్యుత్, రూ.500 కె సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో , శ్రీనివాస్ రెడ్డి, పంతం వెంకటేష్, ప్రభావతి, విమల, సులోచన, లక్ష్మీ, మణెమ్మ, ప్రేమలత, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ మహిళలకు కాస్ట్యూమ్స్ జువెలరీ తయారీలో ఉచిత శిక్షణ

### – లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు



**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** గ్రామీణ మహిళలకు కాస్ట్యూమ్స్, ఇమిటేషన్, వన్ గ్రామ్ జ్యువెలరీ తయారీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు తెలిపారు. యూనియన్ బ్యాంక్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, స్వర్ణ భారత్ ట్రస్ట్ (ముచ్చింతల్) సంయుక్తంగా ఫిబ్రవరి 28 నుండి 13 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. శిక్షణకై ఆసక్తిగల మహిళలు 19 నుండి 45 సంవత్సరాల వయసు లోపు ఉండాలని ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫారంతో పాటు టూల్ కిట్స్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. జ్యూవెలరీ శిక్షణకు దరఖాస్తు చేసుకునే మహిళలు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో జిఎస్ఆర్ కృష్ణ, డైరెక్టర్ యూనియన్ బ్యాంక్, స్వర్ణ భారత్ ట్రస్ట్ , ముచ్చింతల్, రంగారెడ్డి జిల్లాలో సంప్రదించవచ్చని తెలిపారు. ఏదేని సమాచార నిమిత్తం 9391487797, 9177141712, 6301890681, 9618534720 నంబర్ల ద్వారా పొందవచ్చని తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### – ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు డిమాండ్



**కొత్తూరు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న డ్రైవర్లకు లైసెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.చనిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి నెల జీతాలు మొదటి వారంలోఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.గత రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను పర్మినెంట్ చేస్తానని మోసం చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా కార్మికులందరినీ పరమనేని చేసి రెగ్యులర్ ఉద్యోగులను గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

# బ్రిటీషర్ల సింహస్వప్నం చంద్రశేఖర్ ఆజాద్

### – నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి పురస్కరించుకుని కే పి హెచ్ బి 5వ ఫేజ్ జనసేన పార్టీ ఆఫీస్ లో మంగళవారం జరిగిన చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే మ-మ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ దేశ యువతకు ఆదర్శమని, మహానీయుడు, విప్లవవీరుడు ఉద్యమకారుల్లో గొప్పవాడన్నారు. నా చావు నా చేతుల్లో ఉంది. శత్రువుల చేతుల్లో లేదని తనకు తాను దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భరతమాత వీరపుత్రుడు చంద్రశేఖర ఆజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ ,వేముల మహేష్ , డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినీడి ప్రసాద్ , సాలాది శంకర్ , జెమిని సునీల్ , వెంకటేశ్వరరావు , మారుతి , శేఖర్ , మధుసూదన్ రెడ్డి , సుబ్బు , నామన బుల్లి రాజు , శ్రీనివాసరావు , పసుపులేటి ప్రసాద్ , బండారు వెంకటేష్ మరియు వీర మహిళలు, లక్ష్మీ , శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ పండాల



**బాలానగర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** ఫతే నగర్ డివిజన్ పరిధిలోని శోబన కాలనీ మార్కెట్లో ఉన్న అరబ్ షా బాబా దర్గాకు రూ. 30 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభించి పూర్తిగా నిర్మించినందున మంగళవారం అరబ్ షా బాబా దర్గా కమిటీ సభ్యులందరూ కలిసి ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ను కలిసి సన్మానించారు. ఇంత అద్భుతమైన పనిని ఇంతవరకు చరిత్రలో ఎపుడు చేయలేదు అలాగే రూ.70 లక్షల వ్యయంతో నాల రిటర్నింగ్ వర్క్స్ పనులను కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణ రావు సహకారంతో పూర్తిచేయడంతో కార్పొరేటర్ ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా కొన్ని పార్కింగ్ టైల్స్, చిన్న చిన్న వాల్స్ పనులు కూడా నిర్మించడం పూర్తి చేస్తే మాకు శాశ్వత పరిష్కారం అవుతుందని కమిటీ వారు ఆయనకు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి అతిత్వరలో అంచనాలు వేయించి పనులను పూర్తి చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సలావుద్దీన్, మొహమ్మద్ నషు ఖాన్ ,షేక్ సమధ్, అబ్దుల్ రజాక్, ఇక్ర మొదిన్, హఫీజ్ వసీల్ , మొహమ్మద్ రియాజ్, ఫిరోజ్ ఖాన్ పాల్గొనడం జరిగింది.

## చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడండి

– జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చెరువులను, కుంటలను,ప్రభుత్వ భూములను కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డిని కోరారు.అభివృద్ధి పేరుమీద ఒకవైపు, లేక్ బ్రీజ్, లేక్ వ్యూల పేరుమీద మరోవైపు కార్పోరేట్ సంస్థల కుట్రపూరిత అభివృద్ధి కార్యక్రమాలు చెరువులను అన్యాక్రాంతం చేస్తున్నాయని కసిరెడ్డి భాస్కరరెడ్డి తహసీల్దార్ దృష్టికి తెచ్చారు.అభివృద్ధి పేరుమీద చెరువుల్లో నీరులేకుండా చేయడం వల్ల పరిసర ప్రాంతాల బోర్లు ఎండిపోయి వచ్చే ఎండాకాలంలో నీటి సమస్య తీవ్రమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని జనం కోసం తహసీల్దార్ దృష్టికి తెచ్చారు.చెరువుల్లో జీహెచ్ఎంసీ గుడ్డిగా పర్మీషన్ ఇవ్వడాన్ని నిరోధించాలని జనం కోసం తహసీల్దార్ ను కోరింది.నల్లగండ్ల పెద్ద చెరువు కబ్జాలపై ఆపర్ణ సంస్థపై చర్యలు తీసికొని, చెరువును కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిప్యూటీ కలెక్టర్ తహసీల్దార్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## డ్రైనేజీ లేకుండా సిసిరోడ్డు ఏర్పాటు



**దేవరకద్ర, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయకుండానే రెండవ వార్డులో ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన సి.సి రోడ్డును మంగళవారము ఏర్పాటు చేశారు. మొత్తం రోడ్డు వెడల్పు 12 ఫీట్లు ఉండగా 10 ఫీట్లలో రోడ్డును ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపుల ఒక్కొక్క ఫీటును వదిలివేశారు. భవిష్యత్ లో డ్రైనేజీ ఏర్పాటు చేయాలంటే స్థలం సరిపోవటం లేదు. ముందుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసిన తర్వాత సీ.సీ రోడ్డును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు సౌకర్యంగా ఉండేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు ఏర్పాటు చేసే సమయంలో సంబంధిత శాఖ అధికారులు అక్కడే ఉండి రోడ్డును పూర్తి చేసే వరకు పర్యవేక్షించాల్సి ఉన్నా అదికారులు మాత్రం సాయంత్రం కనిపించలేదు.

## జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డిఎస్పీగా కృష్ణ కిషోర్

– జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి బాధ్యతలు స్వీకరణ



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):**సాధారణ బదిలీలలో భాగంగా అచ్చంపేట డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై వనపర్తి జిల్లా డిసీఆర్బి డిఎస్పీగా కృష్ణ కిషోర్ వచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.రక్షితమూర్తిని మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని, త్వరితగతిన దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి): జిల్లా** కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన వడ్డే శివమ్మ భర్త వెంకటస్వామి వలసకూలి ప్రమాదంలో మరణించాడు.పేద కుటుంబం అయిన వారికి సహాయం చేయాలని మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే.రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి మృతుని భార్యకు రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఆర్థిక సహాయం చేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 5 కోట్లు చెరుకు రైతుల బకాయిలు చెల్లింపులు: డైరెక్టర్ ఖిజర్ యఫై





**జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )** గతేడాది చెరుకు రైతుల బిల్లులను ట్రేడర్స్ చక్కెర పరిశ్రమ యాజమాన్యం విడతల వారీగా చెల్లిస్తూ రైతులకు 7.38 కోట్ల రూపాయలు చెల్లించడంలో జాప్యం చేసినందున రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు హెచ్చరికాలు జారీ చేస్తూ గడువులోగా చెల్లించని పక్షంలో పరిశ్రమను వేలం వేస్తామని ప్రకటించి అందుకు అనుగుణంగానే ఇదే నెలలో ట్రైడెంట్ పరిశ్రమను 28 ఫిబ్రవరి 2024 నాడు వేలం వేయడానికి పలు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. స్పందించిన ట్రైడెంట్ పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యఫై మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరి క్రాంతి సమక్షంలో 7రైతులకు చెల్లించాల్సిన 7.38 కోట్ల బకాయిల్లో 5 కోట్ల రూపాయలు 1973 మంది రైతుల ఖాతాలకు చెల్లించడం జరిగిందని, మిగతా 2.38 కోట్లు సోమవారం నాడు చెల్లిస్తామని డైరెక్టర్ ఖిజర్ యఫై తెలిపారు. ఈ సందర్భంగా ఖిజర్ యఫైమాట్లాడుతూ గత యాజమాన్యంలో ఉన్న కొన్ని లోపల వల్ల రైతులకు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపుల్లో జాప్యం జరిగిందని, మంగళవారం నాడు 7.38 కోట్ల బకాయిల్లో 5 కోట్లు చెల్లించంచా మని, మిగిలిన 2 కోట్లు కూడా వచ్చే సోమవారం నాటికి చెల్లించి రైతులకు ఒక్క పైసా బకాయిలు లేకుండా చూస్తామని అన్నారు.

## మెదక్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

– ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హామీ

– 50 కోట్ల 91 లక్షలతో బడ్జెట్ అంచనా – మెదక్ పట్టణ అభివృద్ధి కృషి



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో 2024-25 వార్షిక బడ్జెట్ ను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ప్రవేశ పెట్టారు. ఈ అంచనా బడ్జెట్ లో 50 కోట్ల 91 లక్షల 50 వేలు కాగా అంచనా ఖర్చు 50 కోట్ల 89 లక్షల అంచనా వేశారు. దీంతో మిగులు బడ్జెట్ గా 2 లక్షల 50 వేలు వచ్చింది. ఇందులో వివిధ శాఖల అభివృద్ధి కి, కార్మికుల వేతనాలు, పట్టణ అభివృద్ధికి నిధులు అంచనా వేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు చేస్తానని అన్నారు. అలాగే పట్టణంలో మూడు చౌరస్తాల ఆధునీకరణ కోసం పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తను ఎమ్మెల్యే అయ్యాక రెండు నెలల్లోనే మున్సిపాలిటీకి 5 లక్షల ఆదాయాన్ని పెంచినట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వరు, మున్సిపల్ కమిషనర్ జానకి రాం సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ తో పాటు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**అల్లాదుర్గం ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం చిల్వేర్ గ్రామంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి గౌడన్నలు ఘనంగా బోనాలు సమర్పిచారు. శివ సత్తుల సిగాలతో ,పోతురాజుల విన్యాసాలతో ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రవక్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వే పెట్టి బోనంజ్యోతి వెలిగించి జాతర కన్నులపండుగానిర్వహిస్తారు. వేటపోతు మెడలోవే పమండలుకట్టివ్యాధి నిరోధకశక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు. బోనం అంటే భోజనం అని అర్థం. ఆ భోజనాన్ని అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున సంప్రదాయం. ముందుగా ఆ బోనాన్ని ఒక మట్టి కుండలో వండుతారు ఆలావండిన కుండకి సున్నము, పసుపు, కుంకుమ, వేపాకులు కూడా పెడ్తారు అలాగే ఆ కుండా పై ఒక దీపాన్ని ఉంచుతారు. ఇలా వండిన బోనం ఎంత పవిత్ర మైందంటే అంతే శుభ్రమైనది కూడా. అలా వండిన బోనానికి సున్నం, పసుపు, వేపాకులు పెట్టడం వలన ఎటువంటి చెడు క్రిమి కీటకాలు రావు. ఇందులో వాడిన సున్నం, పసుపు, వేపాకులు ఇవ్వన్ని యాంటీ సెప్టిక్, యాంటీ బైయోటిక్ కి సంబంధించినవే కాబట్టి ఇందులోకి ఎటువంటి క్రిమి కీటకాలకు బోనం లోపలికి వెళ్ళే అవకాశం లేదు. అందువలన ఈ బోనానికి ఇంతపవిత్రత, శుభ్రత ఉంటుంది. అందుకే మనం బోనం పై దీపం ఎందుకు పెడతారంటే మనం బోనం ఎత్తుకొని వెళ్ళే దారి కనుక చీకటిగా ఉంటే అప్పుడు మనకు ఆ దీపమే మనకు త్రోవ్వ చూపిస్తుంది అంటే దారిలో వెలుగులు అన్నామాట ఇది బోణం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో దామరాంచ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు రాజా గౌడ్, లక్ష్మీ అంజా గౌడ్,సీత కిరణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, మల్లమ్మ మల్లయ్య, నర్సారెడ్డి యాదయ్య, శంకర్ రెడ్డి బోజి రెడ్డి ,జగం రెడ్డి నాగప్ప రాం రెడ్డి బాల్ రాజు అంజయ్య కిష్టయ్య, అమృతయ్య జనార్దన్ గౌడ్ దశరథ్ గౌడ్, శ్రీశైలం గౌడ్ ప్రభాకర్ గౌడ్ అరవింద్ గౌడ్ క్రిష్ణ గౌడ్ శ్రీకాంత్ గౌడ్,శ్రీధర్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జిల్లా మత్స్యకారుల సహకార

# సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:** జిల్లా మత్స్యకారుల సహకార సంఘం నారాయణపేట ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా మత్స్యకారుల సహకార సంఘం లిమిటెడ్, రెజిడ్ మేనేజింగ్ కమిటీకి ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ మరియు షెడ్యూల్‌ను జారీ చేసిందని డిప్యూటీ రిజిస్ట్రార్/ ఎన్నికల అధికారి, ట్రైట్ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సిటీ నారాయణపేట కె. టైటస్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ వివరాలు: 1 ) సంఘం పేరు : జిల్లా మత్స్యకారుల సహకార సంఘం లిమిటెడ్ నారాయణపేట 2)రిజిస్ట్రేషన్ నంబర్. సొసైటీ చిరునామా: జిల్లా మత్స్యశాఖ కార్యాలయం, నారాయణపేట(ఆఫీస్) 3)సమాజం యొక్క తరగతి : జిల్లా స్థాయి. 4) ఆపరేషన్ ప్రాంతం : జిల్లా మొత్తం. 5) ఎన్నికల విధానం : రహస్య ఓటు పద్ధతి. 6) ఎన్నుకోవలసిన సీట్ల సంఖ్య: మొత్తం – 11. 7)పోల్ స్థలం లేదా స్థలాలు : సొసైటీ సీటు వద్ద. 8) పోల్ తేదీ : మార్చి 9 న, పోల్ సమయం : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు. 9) నామినేషన్ పత్రాల దాఖలు స్థలం: సంఘం సీటు వద్ద. 10)నామినేషన్ల పత్రాల మధ్య సమయం: ఉదయం 08.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు. 11) నామినేషన్ పత్రాల దాఖలు తేదీ : మార్చి 5 న. 12) దానికి చెల్లించాల్సిన రుసుములు: ఎస్ సి లు/%ా%లు, బిసి లు ఇతరులు 500/–, 750/– 1000/– సంఘం స్థానంలో. 13) నామినేషన్ పత్రాల పరిశీలన తేదీ : 05.03.2024. 14) నామినేషన్ పత్రాల పరిశీలన సమయం: మధ్యాహ్నం 01.30 నుండి 03.00 వరకు

### గృహ జ్యోతి మహాలక్ష్మి పథకం

# అమలుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

## - మఖ్తల్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం సెక్రటేరియట్ లో అమలు చేయడంతో నారాయణపేటజిల్లా మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 167 వ జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున మిఠాయిలు పంచుకొని బాలసంచాపేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల వరకు వైద్య సదుపాయం అమలు చేయడం జరిగిందన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, గృహ జ్యోతి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనిని ముందే చెబుతుందని చెప్పిన ప్రతి మాటను అమలు చేసి తీరుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు .రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి మరిన్ని పథకాలు అమలు చేయనుందని అన్నారు. గృహజ్యోతి గృహలక్ష్మి పథకాల అమలు చేసినందుకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్, బి.గణేష్ కుమార్, శంషోద్దీన్ ,కావాలి తాయప్ప, కట్ట వెంకటేష్,కావలి ఆంజనేయులు, బోయ వెంకటేష్ ,గోవర్ధన్, గోలపల్లి నారాయణ, మందుల నరేందర్ ,అబ్దుల్ రహమాన్, ఎండి.ఫయాజ్ ,అసమొద్దీన్ ,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

## - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** గౌతంనగర్ కాలనీలో మౌలిక సదుపా యాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మల్కాజి గిరి ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించా రు. తమ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కాలనీ సభ్యులు కోరారు. ముఖ్యంగా పారిశుద్యం, త్రాగునీరు, విద్యుత్ స్తంభాలు, స్పీడ్ బ్రేకర్స్, ట్రాఫిక్, ఆర్టీసీ బస్ సౌక ర్యం, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, స్పోర్ట్స్ మెటీరి యల్స్ ఏర్పాటు తదితర సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి వెంట నే స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీ వాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్య లన్నీ దశల వారీగా పరి ష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు కిరణ్ పట్నా యక్, నరసింహరావు, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను కలిసి వినతిపత్రం సమర్పించా రు. జేశారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడు తూ.. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు అపరిష్కృ తంగా ఉన్నాయని తెలి పారు. కనీస సదుపాయా ల కల్పన కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. తన వినతికి జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సానుకూ లంగా స్పందించారని తెలిపారు. వెంటనే ఆయ న, జోనల్ కమిషనర్ రవికిరణ్ కు ఫోన్ చేసి అవసర మైన నిధులు మంజూరు చేయాలని ఆదేశించారని చెప్పారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని కార్పొరేట ర్ సునీత యాదవ్ హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పవర్ బోరు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



మౌలాలి, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ గ్రౌండ్‌లో పవర్ బోరు నిర్మాణ పను లు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా పనులను ప్రారంభించా రు. అనంతరం కార్పొరేట ర్ మాట్లాడుతూ... ఈ 'పార్క్'లో గ్రీనరి మరింత అభివృద్ధి కోసం అవస రమైన నీటి వినియోగం కోసం పవర్ బోరు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధి లోని అన్ని కాలనీలలో పార్క్ ల అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామ న్నారు. పార్క్ లలో గ్రీనరీ ని మరింత పెంచి, కాలనీ వాసులకు ఆహ్లాద కరమై న వాతావరణాన్ని అంద చేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా పార్క్ లలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు తో పాటు, పిల్లలు ఆటలు ఆడుకునే విధంగా అవస రమైన క్రీడా పరికరాలను ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ తో పాటుగా కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఏసిపి బాలాజీకి అభినందనలు




రాయపోల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): గజ్వేల్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీని ఘనంగా సన్మానించిన అభినందనలు తెలియజేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం గజ్వేల్ ఏసీపి కార్యాలయంలో ఏసీపి బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గత 20 సంవత్సరాల క్రితం దౌల్తాబాద్ ఎస్సైగా ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా ఎదగడం చాలా సంతోషం అన్నారు. మునుముందు ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, సూరంపల్లి తలారి నర్సింలుతోదితరులు పాల్గొన్నారు.

# రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అమలు హర్షనీయం

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంది

- గున్నాల అరుణ్ గౌడ్



మౌలాలి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మౌలాలి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత గున్నాల అరుణ్ గౌడ్ అన్నారు. మంగళవారం రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారెంటీ పథకాలలో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఉచిత భీమా పథకాలు అమలు చేసిందన్నారు. అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సీలిండర్ ను అందజేస్తుందన్నారు. అర్హులైన పేదలందరికి ఈ రెండు పథకాలు అందు తాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నే కాలయాపన చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వ మని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ సంక్షేమ పాలన అందిస్తామని ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నెర వేర్చు తుండటంతో ప్రజలం దరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తుం దని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఆరు గ్యారెంటీ లలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని అరుణ్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# విప్లవ కెరటం ఆజాద్ చంద్రశేఖర్ చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద వేసిన రామకోటి రామరాజు




రాయపూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): భరతమాత ముద్దుబిడ్డ ఆజాద్ చంద్రశేఖర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆ విప్లవ వీరుని చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ నీ పేరేంటి అని అడిగితే ఆజాద్ అని, నీ తండ్రీ పేరడిగితే స్వాత్రంత్రం అని, మీ ఇల్లెక్కడ అని అడిగితే జైలు అని సగర్వంగా చెప్పిన విప్లవ వీరుడు ఆజాద్ అన్నారు. 24 ఏళ్ళ వయస్సులోనే దేశం కోసం అమరుడైన మహావీరుడు. ఆజాద్ అంటే చరిత్ర కాదు భారతీయ యువత త్యాగాలకు ప్రతిరూపం, స్వరాజ్యేచ్ఛతో 15 ఏళ్ళ వయసులోనే స్వతంత్ర సంగ్రామంలో అడుగిడిన మహా వీరుడన్నాడు.

# కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



రాయపోల్: ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి రాయపోల్ మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం రోజున డీఈవోగా తనుశ్రీ, ఎమ్.ఇ.ఓ గా తరుణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా లాస్య మిగితా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. విద్యార్థులు సంతోషంగా గడిపారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు వెళ్ళినప్పుడు ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటారని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నంత శిఖరాలకు ఎదిగేందుకు పాఠశాల పునాది లాంటిదని అన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, రమాదేవి, బాల్ రెడ్డి, కృష్ణవంశీ, స్రవంతి, మంజుల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశీస్సులు

- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



రాయపోల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మీరు కష్టపడి చదివినదాన్ని ఇష్టంతో పరీక్షలలో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మీరు కష్టపడి చదివినదాన్ని ఇష్టంతో పరీక్షలలో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అలాగే ఇంటర్మీడియట్ మీ బంగారు భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మీరు చదివిన కళాశాలకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు కార్యకర్తలు



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : కొండపాక మండలంలోని దుద్దెడ, మర్పడగ గ్రామంలోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళ వారం రోజు సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొండపాక మండల అధ్యక్షులు లింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ , దుద్దెడ గ్రామ అధ్యక్షులు అఖిల్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి మర్పడగ యాదగిరి, దుద్దెడ గ్రామానికీ చెందిన ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎల్లా గౌడ్, కొంక ప్రభాకర్, దోమల కనకయ్య, బూర్గుల నాగరాజు, ఆరేపల్లి ప్రశాంత్, గురుకు యాదగిరి, చరణ్, మహేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తు ఉంటుందని కార్యకర్తలు అందర్నీ కలుపుకొని పనిచేయాలని సూచించడం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ల ముందు పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని సూచించడం జరిగింది.

## కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన నర్సింహుల పల్లి గ్రామస్తులు



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి** : బెజ్జంకి మండలం పోతారం గ్రామ శివారులో నిర్మించనున్న గ్రీన్ వెస్ ప్రయివేట్ లిమిటెడ్ ఇథనాల్ పరిశ్రమకు అనుమతి ఇవ్వరాదని గ్రామస్తులు అన్నారు ఈ సందర్బంగా గ్రామస్తులు మానిక. సంపత్ రావు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ నర్సింహుల పల్లి అని గ్రామానికి గ్రామపంచాయతీకి అతి సమీపములో ఇథనాల్ పరిశ్రమ వ్యర్థాలు నిలువ కాగా సన్నాహాలు చేస్తున్నారు. ఇట్టి వ్యర్థాల వలన నీరు, భూమి, వాతావరణం కాలుష్యం 1/13 ( ప్రజలకు, జంతువులకు, పక్షులకు, సకల జీవరాశులకు ఆరోగ్యపరంగా ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతీస్తుంది. పంటల దిగుబడి పరంగా సంకటంగా మారనుంది. ఈ పరిశ్రమకు తమరు అనుమతి ఇచ్చినట్లయితే మా గ్రామము నుండి మేము అన్ని ముల్లె ముతా చదుకొని వలస వెళ్ళవలసి వస్తుంది. తమరు మమ్మలను తరిమివేసినట్లు అవుతుంది. కావున ఈ యొక్క పరిశ్రమ నిర్మాణానికి అనుమతులు రద్దుచేయాలని, గ్రామపంచాయతీ పాలక వర్గం లేనందున పరిశ్రమకు సంబంధించిన అధికారులు గాని, కార్యదర్శులు గాని గ్రీన్ వేస్ బయో ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమకు అనుకూలంగా అభిప్రాయాన్ని వెళ్ళబుచ్చి పరిశ్రమ నిర్మాణానికి అనుమతి ఇచ్చేదరు. కావున మా గ్రామ- స్తుల మొర ఆలకించి గ్రామస్తుల తరుపున పరిశ్రమ యాజమాన్యానికి నిర్మాణానికి అనుమతి ఇవ్వకుండా..పరిశ్రమ యజమాన్యానికి తెలియపరచగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా

### - తులిప్స్ స్కూల్‌లో స్వయంపరిపాలన దినోత్సవం






**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** పట్టణంలోని తులిప్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలు చెప్పారు.డి ఈ ఓ గా వర్శిని,ఎమ్ ఈ ఓ గా ఫాజియా,ప్రిన్సిపాల్ గా వర్ష, వైస్ ప్రిన్సిపాల్ గా నక్షత్ర, ఉపాధ్యాయులుగా ఆనం ఫాతిమా, ముస్కాన్, లిఖిత, మహిర, అర్మాన్, తేజ, లక్ష్మీ ,సహస్ర, శాన్వి, గంగోత్రి,ఉస్మాన్, హర్షవర్ధన్ లు అద్భుతమైన బోధన చేసి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శశిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్వయం పరిపాలాన ద్వారా విద్యార్థులకు బోధించారని తెలిపారు. దేశ ఉజ్వల భవిషత్తు ను తీర్చి దిద్దే విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందని తెలిపారు.,విద్యార్థులు బాగా చడివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాక్షించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులకు అభినందిస్తూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణలత, దీపికా, భవాని, బలమని, నరేష్, రవి, బాలు, కనకయ్య, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శివలింగం ప్రతిష్టాపన శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు రూ. 70 వేల రూపాయలు అందజేత



**రాయపోల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** రాయపోల్ మండలంలోని బేగంపేట గ్రామంలో శివ లింగం శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల సందర్భంగా సోమవారం తమ వంతు సహాయంగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు స్వామి ఆధ్వర్యంలో రూ.70351 వేల సహాయం మాల సంఘం తరపున అందించినట్లు బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు.ఇట్టి రూపాయలను బేగంపేట గ్రామంలో శివలింగ ప్రతిష్టాపన శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు జరుగుతున్న తమ వంతు సహాయంగా ఉడత భక్తితో 70351 రూపాయలను శ్రీ శ్రీధర్ శర్మ పంతులుగారికి రఘురాంశర్మ పంతులు గారికి చేయడం జరిగిందన్నారు కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు కుమార్.మాజీ సర్పంచ్ కొప్పు సత్యనారాయణ. నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్

### - ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి - జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల ప్రజాజ్యోతి :**నేడు పరీక్ష రాస్తున్న ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఈ సందర్బంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు..ఈ సందర్బంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను.మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది.పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి అన్నారు .మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని తెలిపారు.

# కరెంటు తీగలను దొంగలించిన వ్యక్తులు అరెస్ట్





**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక /కుకునూరు పల్లి :** నూతనంగా నిర్మించే వెంచర్ల ను టార్గెట్ గా చేసుకొని అల్యూమినియం వైర్లను చోరీ చేస్తున్న దొంగలను పట్టుకుని జ్యూడిషియల్ కస్టడీకి తరలించినట్లు గజ్వేల్ ఏసిపి బాలాజీ తెలిపారు. మంగళవారం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉదయం 6 గంటల సమయంలో వెలికట్ట చౌరస్తా వద్ద తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ లు సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు ఆటోలో అల్యూమినియం వైర్ తీసుకొని వెళుతుండగా అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని పట్టుకుని విచారించగా మూడు నాలుగు జిల్లాల్లోని పలు వెంచర్లలో అల్యూమినియం వైర్లను దొంగలించినట్లు ఒప్పుకున్నారని, దొంగతనం చేసిన అల్యూమినియం వైర్లను ప్రజ్ఞాపూర్, సిద్దిపేటలోని పలు స్క్రాప్ దుకాణాలలో అమ్ముతూ డబ్బులు పోగుచేసుకొని జల్సాలకు అలవాటు పడ్డట్లు తెలిపారని ఏసిపి బాలాజీ మీడియాకు వివరించారు. ముగ్గురు నిందితులలో ఒకరు సిద్దిపేట జిల్లాకు చెందిన గంగులోతు చంద్రశేఖర్, కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్, జలంధర్ గా గుర్తించినట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న వారికి చట్ట ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. అల్యూమినియం వైర్లను దొంగతనం చేసే ముఠాను చాకచక్యంగా పట్టుకున్న కుకునూరు పల్లి పోలీస్ లను ఏసీపి బాలాజీ అభినందించారు. నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించినట్లు తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా..ఇటుక బట్టీల నిర్వహణ

### - పట్టించుకోని అధికారులు



**జగదేవపూర్, ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** నిబంధనలకు విరుద్దంగా ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం అక్రమార్కులకు కలిసి వస్తుంది. గ్రామ పంచాయతీకి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కోరుతున్నారు. మండల కేంద్రమైన జగదేవపూర్ లో, పీర్లపల్లి గ్రామంలో దాదాపు నాలుగు ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ఆటు వైపు అధికారులు కన్నెత్తిచూడడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పీర్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలకు పక్కనే ఉన్న అటవీ ప్రాంతం నుండి కలపను వాడుతున్నారు. అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం అటవీ ప్రాంతాలలో నుండి నిర్వహకులు చిన్న చితక కలపను తీసుకవస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే వివిధ గ్రామాల నుండి చెరువులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీల నిర్వహకులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్లనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**యధేచ్ఛగా ఇటుక బట్టీల నిర్వహణ**

ఇటుక బట్టీ నిర్వహించలాంటే కనీసం రెండు నుండి ఐదెకరాల భూమి అవసరం. రెవిన్యూ, నీటి పారుదల, పంచాయతీ రాజ్, భూగర్భ గనులు, అటవీశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయేతర పనులకు భూమి వినియోగిస్తున్న నందున నాలా పన్ను చెల్లించాలి. ఇవేమి పట్టించుకోకుండా కనీసం గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా గ్రామాలలో యధేచ్ఛగా నిర్వహిస్తున్నారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు



**తొగుట ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** తొగుట మండలంలోని ఇంటర్ పరీక్షల నిర్వహణ గురించి ప్రభుత్వ జూనియర్ కళాశాల తొగుట రాంపూర్ లో ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు పరీక్షల చీఫ్ సుపెరినెండెంట్ రమావత్ శంకర్ నాయక్ . ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం 187 మంది, విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు అని . పరీక్ష నిర్వహణ పట్ల వహించవలసినటువంటి సూచనలను ఇన్విజిలేటర్లకు తెలియజేసాం అన్నారు .నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదని విషయాన్ని పదేపదే తెలియజేశారు. 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష లు నిర్వహించబడుతుంది. విద్యార్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారని పరీక్షల చీఫ్ సుపెరినెండెంట్ రమావత్ శంకర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మ హత్య



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక/కుకునూర్ పల్లి :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళవారం రోజు లకుడారం గ్రామంలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా సారం పల్లి మండలం తంగెళ్ళ పల్లి గ్రామానికి చెందిన బొప్పెన పర్శారాములు (30) గ్రామంలో చిట్టీల వ్యాపారం కొనసాగిస్తూ ఉండేవాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో దుబాయ్ వెళ్లగా సరైన ఉపాధి దొరక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది తిరుపతి కి వెళ్లి వస్తా అని ఈ నెల 23 వ తేదీన ఇంట్లో నుండి బయలదేరి వెళ్లినట్లు, 27 వ తేదీన లకుడారం గ్రామానికి చెందిన కంకణాల బాలయ్య వ్యవసాయ పొలం వద్ద ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అమ్మ మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్‌ను అవిష్కరించిన సీఐ నరసింహారావు




**కొత్తూరు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో అమ్మ వె-ంమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ సార వినయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టును సీఐ నరసింహారావు,ఎస్ఐ జి. శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..సమాజంలో సేవా దృక్పథంతో, కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యం అని అమ్మ మెమోరియల్ చారిటబుల్ ద్వారా ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.రాజకీయాలకు తావు లేకుండా పేదలు, బడుగు, బలహీన వర్గాలు కష్టాలలోని ఆదుకోవడమే తన లక్ష్యంగా పేర్కొన్నారు. పేదవారి కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసి యువకులు సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నందుకు సిఐ,ఎస్ఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో కరోళ్ళ సురేందర్,చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు శివ కృష్ణ గౌడ్,రాజు నాయక్, మహమ్మద్ రఫీక్ ,లతీఫ్, రాజు గౌడ్, సంతోష్ కుమార్,శివ శంకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

– మరో రెండు గ్యారెంటీలు అమలు పట్ల హర్షం వ్యక్తం చేసిన శ్రీనివాస్ నాయక్



**రాజాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయహస్తం గ్యారంటీలను అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని... ఇప్పటికే రెండు పథకాలు అమల్లోకి తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో రెండు గ్యారంటీలకు మంగళవారం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగారెడ్డి గూడ ఎంపీటీసీ సభ్యులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సచివాలయం వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి స్కీమ్‌లో భాగంగా రూ. 500కు సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మరో రెండు గ్యారెంటీలు అమలు చేయడం పట్ల శ్రీనివాస్ నాయక్ ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసింద్రు..!

– షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** గత బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసింద్రు అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చాకలిదాని గుట్ట పంచాయతీలో తాటిగడ్డ తండాకు చెందిన మహిళకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ప్రజా పాలన అందిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల శ్రీను నాయక్, రూప్ సింగ్, ఆకుల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి

– శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా ఎంపికైనటువంటి తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి.యస్ రాములు ,కరెంట్ గంగ రెడ్డి, కాంగ్రెస్ యూత్ లీడర్ కొండ పరశురాం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డితో పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే జర్నలిస్ట్ సమస్యలను వారి అభివృద్ధి కోసం పలు అంశాలు చర్చించారు.జర్నలిస్టులకు సంబందించిన అక్రెడేషన్ సమస్యలను ,కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మీడియా మిత్రుల అందరికీ న్యాయం చేస్తామంటూ వారు హామీ ఇవ్వడం జరిగింది.అలాగే జర్నలిస్ట్ లపై జరిగే దాడులపై ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పై దాడులు చేస్తే సహించేది లేదని దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టులకు మీడియా మిత్రులందరికీ అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు క్రాంతి కుమార్ చర్చి%శీ%చిన పలు అంశాలు పై తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కూకట్‌పల్లి బి బ్లాక్ అధ్యక్షురాలుగా రేష్మ ఎన్నిక

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ నూతన మహిళా అధ్యక్షురాలుగా రేష్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ఆమెకు నియామక పత్రాన్ని అందించారు. అందుకు ఆమె స్పందిస్తూ తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని, నియామక పత్రాన్ని అందించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై రాష్ట్ర ప్రజల హర్షం

– తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** ఎన్ని అవాంతరాలు ఎదురైనా తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృత నిశ్చయంతో ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ స్పష్టం చేశారు. గాంధీభవన్ లో సోమవారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షిని కలిసి రాష్ట్రంలో ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్న తీరుతెనులను ఆమెకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీ మైనారిటీలు టీఆర్ఎస్ కు వ్యతిరేకంగా సంఘటితమై పోరాడిన విషయాన్ని కూడా ఆమె దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో వెనుకబడిన కులస్తులకు ప్రయోజనం చేకూర్చే విధంగా శాసనసభలో బీసీ కులగణన బిల్లును ప్రవేశపెట్టిన విషయాలలో రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతున్న విషయాలను దీపాదాస్ మున్షికి వివరించారు. రానున్న లోక సభ ఎన్నికలలో విజయం సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలే తార్కణమని ఆయన అన్నారు. పార్టీ అగ్రనేతలు సోనియా రాహుల్ గాంధీ మల్లి కార్జున ఖరిగే నాయకత్వాలను ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో నిత్యాన్నదానానికి 1,00,111 విరాళం

– తన ఔన్నత్యాన్ని చాటుకున్న పుప్పాల అజయ్ కుమార్




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** ఛత్రినాక నివాసంలో ఉండే పుప్పాల అజయ్ కుమార్, పుప్పాల ఆదర్శ్ కుమార్ లు ప్రతి సంవత్సరం ఒక ఆలయానికి తమకు తోచిన విరాళాన్ని అందిస్తూ భగవంతుని మీద ఉన్న వారి భక్తిని చాటుతున్నారు. మంగళవారం సిరిసిల్ల జిల్లా వేములవాడ లో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి నిత్యాన్నదాన కార్యక్రమానికి పాతబస్తీ చత్రినాక నివాసి పుప్పాల అజయ్ కుమార్, పుప్పాల ఆదర్శ కుమార్ రూ. 1,00,111 విరాళాన్ని అందించి భక్తులపై ఉన్న తన ఉధారతను చాటారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన పలు ఆలయాలకు ఇదే తరహా తన దాతృత్వాన్ని ఆవిష్కరించి స్వామివారి కరుణ కటాక్షం పొందారు. అనంతరం ఆలయ పంతులు రాజమౌళి, సెక్షన్ ఆఫీసర్ తిరుపతి నాయక్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి స్వామివారి కృపా కటాక్షాలు వారి కుటుంబం పై ఉంటూ మరిన్ని ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని వారిని దీవించారు.

# బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

– పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ శ్రేణుల పిర్యాదు



**సిరిసిల్ల, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ శ్రేణుల పిర్యాదు చేశారు. బండి సంజయ్ వెంటనే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మాజీ పీసీసీ మెంబర్ నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, పట్టణ కార్యదర్శి మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ

# భూముల కబ్జాల విషయమై కలెక్టరుకు ఫిర్యాదు

- భయభ్రాంతులకు గురి చేస్తూ పరోక్ష దాడులకు దిగుతున్న భూకబ్జాదారులు
- సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలి




**జమ్మికుంట, ఫిబ్రవరి28( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప దేవాలయం దగ్గరలోని ప్రభుత్వ భూములు సర్వే నెం: 882,887,సర్వే నెం: 631, 629, 15వ వార్డు బిసి హస్టల్, ఆవాస విద్యాలయం,సర్వే నెం: 467 16వ వార్డు, ముస్లీం ఈద్గా,సర్వే నెం: 422, 431 కొత్తపల్లి, రామన్నపల్లి పరిధిలో సర్వే నెం: 92, 93, 368 ధర్మారం పరిధి లో అన్యాకాంత్రం, కబ్జాలకు సంబందించిన విషయమై ఆధారాలతో సహ కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశామని సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలి అన్నారు..ఇందులో జమ్మికుంట వ్యాప్తంగా ప్రజా సంక్షేమం దృష్ట్యా గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.. కొందరు వ్యక్తులు వారికి ఉన్న రాజకీయ ప్రోద్బలంతో సదరు భూములను వెంచర్లు, అక్రమ నిర్మాణాల కోసమై ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తు స్థానిక రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారుల ప్రమేయంతో నిబంధనలకు విరుద్ధంగా సర్వే.నం. తారు మారు చేస్తూ తప్పుడు దృవపత్రములు, అనుమతులు మంజూరు చేయిస్తు విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడమే కాకుండా సరియైన లబ్ధిదారులకు కేటాయించబడిన నివేశన స్థలాలను సహితం ఆక్రమించుకొని ప్రశ్నించిన వారిపై తప్పుడు ఫిర్యాదులతో పాటు ప్రతక్ష, పరోక్ష దాడులకు దిగుతు ధానార్జనే ధ్యేయంగా రెచ్చిపోతున్న భూ కబ్జాదారులను నిలువరించే విధంగా కలెక్టర్ గారి పర్యవేక్షణలో జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేకమైన విచారణ కమిటిని ఏర్పాటు చేస్తు భాద్యులపైన శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు..ఇట్టి విషయంపై కలెక్టర్ గారు హుజురాబాద్ ఆర్.డి.ఒ గారిని విచారణకు ఆదేశిస్తూ నివేదికను అనుసరించి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో పాత సత్యం, మేడిపల్లి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా జడ్పీ సర్వ సభ్య సమావేశం

- పంచాయతీ రాజ్ అధికారుల తప్పిదాలతో ప్రోటోకాల్ అంశంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలెక్టర్ యాస్మీన్ భాషాతో తీవ్ర స్థాయిలో చర్చ





**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత అధ్యక్షతనలో నిర్వహించిన సమావేశంలో పలు శాఖలపై విస్తృతమైన చర్చ కోనసాగింది. ముందుగా వ్యవసాయ శాఖపై సమావేశం మొదలు కాగా రైతుబందు నిధులు ఇంకా ఖాతలో జమ కాలేదని వ్యవసాయ శాఖ అధికారిణిని సభ్యులు అడుగగా త్వరలో జమ అవుతాయని సభ్యులకు తెలియజేశారు. విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పై సభ్యులు ఉవ్వెత్తున విరుచుకుపడడంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం పాఠశాలలను సందర్శించకుండా ప్రవేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్నారని సభ్యులు మండిపడ్డారు. ఆరోగ్య శాఖ అధికారులపై సభ్యులు పలు ఆరోపణలు చేశారు. కనీసం సూపరింటెండెంట్ జడ్పీ సమావేశానికి హాజరు కాలేకపోవడం బాధాకరమని ఇంతకు ముందు జడ్పీ సమావేశంలో కూడ మందలియడం జరిగిందని అయిన తనలో మార్పు రాలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ అధికారులు ప్రాంతానికి ఓతీరు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు నష్టపోకుండ పొలాలు ఎండిపోకుండ అధికారులు కలెక్టర్ యాస్మీన్ భాషా చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు. జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాస్తున్నట్టు సభ ఏక తీర్మానం చేసి ప్రభుత్వలకు పంపుతున్నట్టు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని పంచాయతీ రాజ్ అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కలెక్టర్ యాస్మీన్ భాషాకు కొంత సేపు సభలో చర్చ కొనసాగడంతో ఇక ముందు అలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గృహజ్యోతి అంశంలో త్వరలో విధి విధానాలు త్వరలో తెలియజేస్తామని అందరూ సంయానం పాటించాలని కలెక్టర్ సబ్యులకు సూచించారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరూ జడ్పీ సర్వసభ్య సమావేశానికి తప్పకుండ హాజరు కావాలని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి తమ శాఖలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అధికారులకు వసంత సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరన్ రావు, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, జిల్లా అధికారులు జడ్పీటీసీలు ఎంపీపీలు పాల్గొన్నారు.